క్లుప్తంగా

అందుబాటులో పోటీ పరీక్షల పుస్తకాలు


గ్రంథాలయంలో ప్రవేశ పరీక్షలకు అందుబాటులో ఉన్న పుస్తకాలు

గుడిపాల: వివిధ పోటీ పరీక్షలకు ఉపయుక్తంగా ఉండే పుస్తకాలు గుడిపాల శాఖా గ్రంథాలయంలో అందుబాటులోకి వచ్చాయి. వాటిని విద్యార్థులు యువత సద్వినియోగం చేసుకోవాలని గ్రంథాలయ అధికారి గజేంద్రబాబు కోరారు. పోటీ పరీక్షలకు సిద్ధమయ్యే పాఠకులకు అవసరమయ్యే పుస్తకాలు కావాలని అధికారులు జిల్లా గ్రంథాలయ సంస్థ అధికారులను కోరారు. ఈ మేరకు వివిధ పోటీ పరీక్షలకు అవసరమయ్యే 31 పుస్తకాలు పంపినట్లు గజేంద్రబాబు తెలిపారు.

పేకాటరాయుళ్ల అరెస్టు

బంగారుపాళెం: మండలంలోని బలిజపల్లె వద్ద సోమవారం రాత్రి పేకాట ఆడుతున్న ఐదుగురిని అరెస్టు చేసినట్లు ఎస్ఐ మల్లికార్జున్‌రెడ్డి తెలిపారు. గ్రామ సమీపంలో పేకాట ఆడుతున్నారనే సమాచారంతో దాడి చేశామన్నారు. ఐదుగురిని అరెస్టు చేసి రూ.14 వేల నగదు స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. నిందితులను కోర్టులో హాజరుపరిచినట్లు వెల్లడించారు.

దివ్యాంగ పిల్లలకు బహుమతుల ప్రదానం

తవణంపల్లె: స్థానిక హైస్కూల్‌లోని భవిత కేంద్రంలో ఉన్న దివ్యాంగ పిల్లలకు బహుమతులు పంపిణీ చేశారు. రీడ్స్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో మంగళవారం భవిత కేంద్రంలో డ్రాయింగ్ పోటీలు నిర్వహించారు. ప్రతిభ చూపిన వారికి బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో హెచ్‌ఎం శ్రీరంజని, రీడ్స్ సంస్థ ప్రతినిధులు ధరణి, గీతాంజలి, సహిత విద్య ఉపాధ్యాయులు దేవేంద్ర, ఢిల్లీ పాల్గొన్నారు.

జగనన్నతోనే రాష్ట్రాభివృద్ధి


కరపత్రాలు అందజేస్తున్న నాయకులు

పూతలపట్టు: సీఎం జగనన్నతోనే రాష్ట్రం అభివృద్ధి చెందుతుందని సచివాలయ మండల కన్వీనర్ సుధాకర్‌రెడ్డి అన్నారు. మంగళవారం మండలంలోని పాటూరు, అయ్యప్పగారిపల్లి, తేనేపల్లి సచివాలయాల పరిధిలో జగనన్నే మా భవిష్యత్తు కార్యక్రమం నిర్వహించారు. సర్పంచ్ లలితశ్రీ, ఎంపీటీసీ సభ్యురాలు రాణెమ్మ, సచివాలయ కన్వీనర్ పురుషోత్తం, వైస్ ఎంపీపీ ద్వారకనాథరెడ్డి, ఎంఎస్ మణి, షణ్ముగం, వేణు పాల్గొన్నారు.

దారి సమస్య పరిష్కారం


చెరువుముందరవూరు దారి సమస్యపై చర్చిస్తున్న అధికారులు, నాయకులు

పూతలపట్టు: మండలంలోని ఎం.బండపల్లి గ్రామ సమీపంలో ఉన్న చెరువుముందరవూరులో దారి సమస్యకు అధికారులు, వైఎస్సార్‌సీపీ నాయకుల చొరవతో పరిష్కారం లభించింది. మంగళవారం గ్రామస్తులతో మాట్లాడి 20 గడపలకు దారి కల్పించారు. ఏళ్ల నాటి సమస్య పరిష్కారం కావడంతో గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు. తహసీల్దార్ బిజయభాస్కర్, ఎంపీడీఓ గౌరి, ఎస్ఐ హరిప్రసాద్, వైఎస్సార్‌సీపీ నాయకులు తలపులపల్లి బాబురెడ్డి, లోకేష్‌రెడ్డి, సర్పంచ్ త్యాగరాజ్, దేవేంద్ర ఉన్నారు.

18న వాహనాల వేలంపాట

చిత్తూరు రూరల్: జిల్లా వైద్య ఆరోగ్యశాఖ కార్యాలయంలో ఈనెల 18న పాత వాహనాల వేలంపాట నిర్వహిస్తున్నట్లు డీఎంఅండ్‌హెచ్‌ఓ ప్రకాశం తెలిపారు. మొత్తం 29 వాహనాలు వేలంలో పెట్టామన్నారు. ఆసక్తి గలవారు ఆన్‌లైన్‌లో రుసుం చెల్లించి పాటలో పాల్గొనవచ్చని ఆయన పేర్కొన్నారు.

వేతనాలు ఇవ్వాలి

చిత్తూరు కార్పొరేషన్: జిల్లాలోని గ్రామీణ ప్రాంతాల్లో పనిచేస్తున్న గ్రీన్ అంబాసిడర్లకు పెండింగ్ వేతనాలు ఇవ్వాలని గ్రీన్‌అంబాసిడర్ సంఘం రాష్ట్ర కార్యదర్శి శ్రీరాములు తెలిపారు. మంగళవారం స్థానిక డీపీఆర్సీ కార్యాలయంలో డీసీ షణ్ముగంను కలిసి వినతిపత్రం అందజేశారు. రోజూ పల్లెల్లో చెత్తను సేకరించి ప్రజలు అనారోగ్యం బారిన పడకుండా చూస్తున్న కార్మికులకు వేతనాలు సకాలంలో చెల్లించడం లేదన్నారు. సంబంధిత మండల అధికారులు జోక్యం చేసుకుని సమస్యను పరిష్కరించాలని కోరారు. దీనిపై డీసీ స్పందిస్తూ సమస్యను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళతానని హామీ ఇచ్చారు. నాయకులు నాగరాజు పాల్గొన్నారు.

నాడు ముత్తుకూరు రోడ్డు ఇలా



నేడు ముత్తుకూరు రోడ్డు ఇలా



సరికొత్తగా రహదారులు

చిత్తూరు డివిజన్‌లో గ్రామీణ రహదారుల అభివృద్ధికి ప్రభుత్వం చర్యలు తీసుకుంది. డివిజన్‌లోని పలు ప్రాంతాల్లో దెబ్బతిన్న రహదారులకు మరమ్మతులు చేసి అవసరమైన చోట లేయర్స్ వేస్తున్నారు. గ్రామీణ ప్రాంతాల రోడ్లతో పాటు లింకు రోడ్ల అభివృద్ధికి అగ్రికల్చర్ మార్కెట్ కమిటీ (ఏఎంసీ) నుంచి నిధులు మొత్తం 19.4 కిలోమీటర్లకు రూ.5.16 కోట్ల వ్యయంతో నిర్మిస్తున్నారు. దాదాపు 90 శాతం పనులు పూర్తి చేశారు. దీంతో వాహనాదారులు సాఫీగా ప్రయాణం చేయనున్నారు.

- డివిజన్‌లో చురుగ్గా రోడ్డు పనులు
- ఏఎంసీ నిధుల రూ.5.16 కోట్లతో 19.4 కిలోమీటర్లు
- 90 శాతం పూర్తయిన పనులు

రోడ్డు పేరు	కిలోమీటర్లు	వ్యయం (రూ.లక్షల్లో)
1.అంబేద్కర్ భవన్ -వేలూరురోడ్డు వయా పీవీకేఎన్ డిగ్రీ కళాశాల	2.20	రూ.52
2.ఎంసీజీ రోడ్డు బొమ్మసముద్రం	2.70	రూ.172
3.చిత్తూరు-వేలూరురోడ్డు బొమ్మసముద్రం వయా కొత్తూరు	2.20	రూ.72
4.తుమ్మిందరోడ్డు-మాపాక్షి	1.20	రూ.24
5.ఎన్‌హెచ్4-మాసపల్లె	3.50	రూ.26.02
6.చిత్తూరు-తిరుత్తణిరోడ్డు పచ్చనపల్లె హరిజనవాడ	2.20	రూ.41.20
7.చిత్తూరు-తిరుత్తణి రోడ్డు -ముత్తూకూరు హరిజనవాడ	1.20	రూ.26
8.తేనబండ బైపాస్‌రోడ్డు	3.20	రూ.78.66
9.చెరోపల్లె రోడ్డు-ఏనుగుగుట్లపల్లె హరిజనవాడ	1.00	రూ.24.12

చిత్తూరు కార్పొరేషన్: గతంలో టీడీపీ ప్రభుత్వం రోడ్ల నిర్వహణపై నిర్లక్ష్యం ప్రదర్శించింది. దీనికి తోడు రెండేళ్ల ముందు కురిసిన భారీ వర్షాలకు చాలా వరకు రోడ్లు దెబ్బతిన్నాయి. జిల్లాలో రోడ్లు బాగు చేయాలని ప్రజాప్రతినిధులు అసెంబ్లీలో అభ్యర్థించారు. మార్కెటింగ్ శాఖ ద్వారా, గ్రామీణ రహదారుల నిర్మాణానికి సహకరించాలని కోరారు. పరిశీలించి చర్యలు తీసుకోవాలని ప్రభుత్వం ఆదేశించింది. ఫలితంగా డివిజన్‌లో మొత్తం 19.4 కిలోమీటర్లు రూ.5.16 కోట్ల వ్యయంతో రోడ్డు పనులు చేస్తున్నారు.

ఇవీ ప్రతిపాదనలు..

రద్దీగా ఉండే ప్రాంతాల్లో రోడ్డు విస్తరణ, మరమ్మతు పనులకు పంచాయతీరాజ్‌శాఖ పరంగా ప్రతిపాదనలు పంపారు. వీటిని క్షేత్రస్థాయిలో ఎస్ఈ చంద్రశేఖర్, ఈఈ రమణయ్య, డీఈ రవి పరిశీలించి నివేదికను ప్రభుత్వానికి పంపారు. ఇందులో చిత్తూరులోని అంబేద్కర్ భవన్ నుంచి పీవీకేఎన్ డిగ్రీ కళాశాల వరకు ఉన్న రోడ్డును 3.75 మీటర్ల నుంచి 7 మీటర్ల వెడల్పుతో 4 కిలోమీటర్ల విస్తరణకు రూ.3.20 కోట్లు, గుడిపాల మండలంలో 197 రామాపురం నుంచి సింగరాపుపేట వరకు 3 కిలోమీటర్లు రూ.1.75 కోట్లు, చిత్తూరు రూరల్ మండలంలో బీఎస్ఆర్‌పేట లో లెవల్ బ్రిడ్జి నుంచి పొన్నై నది దారి బ్రిడ్జి నిర్మాణం 35 కిలోమీటర్ల మేర రూ.8.90 కోట్లు అవసరమని నివేదించారు.

ప్రయాణికులకు సౌలభ్యం..



"వ్యవసాయ మార్కెట్ కమిటీ (ఏఎంసీ) నిధులతో పంచాయతీరాజ్ పరిధిలోని రోడ్లను అభివృద్ధి చేస్తున్నాం. డివిజన్‌లో 90 శాతం రోడ్డు పనులు చేశాం. ఇక ప్రయాణానికి తిప్పలు ఉండవు. సాఫీగా కొత్త రోడ్లపై ప్రయాణించవచ్చు. వీటితో పాటు మరిన్ని రోడ్ల విస్తరణ, లేయింగ్ పనుల కోసం ప్రభుత్వానికి నివేదికలు పంపాం. – **రమణయ్య, ఈఈ పీఐయూ, పంచాయతీరాజ్**


నాడు అధ్వానంగా పచ్చనపల్లె రోడ్డు


ప్రస్తుతం పచ్చనపల్లె రోడ్డు

ప్రతి గడపలో సంతోషం కనిపిస్తోంది


లబ్ధిదారులకు సంక్షేమ ఫలాల లబ్ధి బుక్‌లెట్‌ను అందజేస్తున్న ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు

చిత్తూరు కార్పొరేషన్: ప్రజల సమస్యలు ఎప్పటికప్పుడు పరిష్కరించేందుకే గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహిస్తున్నామని ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు తెలిపారు. స్థానిక 38వ డివిజన్ మిట్టూరు–2లో మంగళవారం నిర్వహించిన గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఇంటింటికి వెళ్లి సమస్యలు అడిగి తెలుసుకుంటూ, వారికి ప్రభుత్వం నుంచి అందిన సంక్షేమ పథకాలను వివరించారు. ప్రజలకు అందుబాటులో పాలన కొనసాగుతోందన్నారు. ప్రతి ఒక్కరూ సంక్షేమ ఫలాలు అందుకుంటూ ఆనందంగా జీవనం సాగిస్తున్నరన్నారు. సచివాలయ వ్యవస్థ ద్వారా ప్రజల వద్దకే పాలన వచ్చిందన్నారు.

సమస్యల విన్నపం..

స్థానికంగా కాలువలు నిర్మించాలని, ఉన్న చిన్న కాలువల వల్ల వర్షం వస్తే రోడ్లలో నీరు పారుతోందని, పలు ప్రాంతాల్లో వీధి దీపాలు వెలగడం లేదని, శానిటేషన్ చేయడం లేదని స్థానికులు ఎమ్మెల్యేకి విన్నవించారు. మందుబాబుల ఆగడాలు హెచ్చుమీరాయన్నారు. సంబంధిత సమస్యలను పరిష్కరించాలని అధికారులను ఎమ్మెల్యే ఆదేశించారు.డివిజన్ కార్పొరేటర్ ఉన్ని, మేయర్ అముద, చుడా చైర్మన్ పురుషోత్తంరెడ్డి, మొదలియార్ కార్పొరేషన్ డైరెక్టర్ జ్ఞానజగదీష్ నాయకులు రాజా, రవి పాల్గొన్నారు.

నేతన్నలకు 90 శాతం సబ్సిడీతో రుణాలు

నారాయణవనం: సంప్రదాయ చేనేత వృత్తిని ప్రోత్సహిస్తూ, మగ్గాల ఆధునీకరణ, సాంకేతిక పరిజ్ఞానం జోడింపుతో ఉత్పత్తుల నాణ్యత పెంచుకోవడానికి కేంద్ర ప్రభుత్వ పథకంతో 90 శాతం సబ్సిడీ రుణాలు ఇస్తున్నట్టు డీఆర్‌డీఏ ప్రాజెక్టు డైరెక్టర్ జ్యోతి అన్నారు. మంగళవారం సాయంత్రం సారకాయలస్వామి ఆలయ ప్రాంగణంలో ఆమె చేనేత కార్మికులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పీడీ మాట్లాడుతూ కార్మికుల స్థాయి నుంచి సొంత పెట్టుబడులతో వస్త్ర ఉత్పత్తిదారులుగా ఎదగడానికి కేంద్ర ప్రభుత్వం స్ఫూర్తి పేరిట సబ్సిడీ రుణాలను ఇస్తోందని తెలిపనారు. అందువల్ల నేత కార్మికులు సంఘంగా ఏర్పాటైతే బ్యాంకుల నుంచి రుణాలను మంజూరు చేయిస్తామని ఆమె అన్నారు. అలాగే మగ్గాలను ఆధునీకరించి, సాంకేతిక పరిజ్ఞానంతో కొత్త డిజైన్లతో నాణ్యమైన వస్త్రాలను తయారు చేసుకునే అవకాశం ఉంటుందని తెలిపారు. అందులో 90 శాతం సబ్సిడీని కేంద్రం భరిస్తుందని, కేవలం 10 శాతం రుణాన్ని లబ్ధిదారులు నెలవారీగా కంతుల వారీగా బ్యాంకులకు చెల్లిస్తే సరిపోతుందని ఆమె తెలిపారు.

హామీలను నెరవేర్చిన ఘనత జగనన్నదే


తుమ్మిందలో ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు

చిత్తూరు రూరల్: ప్రతి హామీని ఆచరణలో అమలు చేసిన ఘనత సీఎం జగన్‌మోహన్‌రెడ్డికే దక్కుతుందని ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు అన్నారు. చిత్తూరు మండలం తుమ్మింద, తొప్పాతి, నాయనిచెరువు, చెర్లోపల్లి పంచాయతీల్లో మంగళవారం జగనన్నే మా భవిష్యత్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రతి గడపలో స్టిక్కర్లు అట్టించారు. ప్రభుత్వం ద్వారా చేకూరిన సంక్షేమ పథకాల లబ్ధి గురించి లబ్ధిదారులను అడిగి తెలుసుకున్నారు. వైస్ ఎంపీపీలు జయరాం, రంజని, ఎంపీటీసీ ప్రతిమారెడ్డి, సర్పంచ్ మునిరత్నం, భాస్కర్ రెడ్డి, నాయకులు కుమార్, మణిబాబు, వెంకటేష్, రాజేంద్ర, తులసి, నంద, బాబు, జయపాల్, రామ్మూర్తి, దేవేంద్ర పాల్గొన్నారు.

అన్ని డివిజన్లలో..

చిత్తూరు కార్పొరేషన్ : నగరంలో జరుగుతున్న జగనన్నే మా భవిష్యత్ కార్యక్రమాన్ని ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు మంగళవారం పరిశీలించారు. కార్యక్రమంలో భాగంగా మురకంబట్టు, దొడ్డిపల్లె, టెలిఫోన్ కాలనీ, రాంనగర్‌కాలనీ ప్రాంత వాసులతో మాట్లాడారు. అనంతరం పలు నివాసాలకు స్టిక్కర్లు అతికించారు. కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ రాజేష్‌కుమార్‌రెడ్డి పాల్గొన్నారు.


దొడ్డిపల్లెలో స్టిక్కర్ అతికించిన ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు

గుడిపాలలో..

గుడిపాల: సంక్షేమ పథకాలతో పేదల జీవితాల్లో వెలుగులు నింపిన సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని


వసంతాపురంలో..

ప్రజలు మరోసారి దీవించాలని వసంతాపురం సర్పంచ్ రజినీకాంత్ అన్నారు. మంగళవారం జగనన్నే మా భవిష్యత్ కార్యక్రమాన్ని వసంతాపురం పంచాయతీలో నిర్వహించారు. ఆయన ఇంటింటికీ తిరుగుతూ జగనన్న పాలనలో ఆయా కుటుంబాలకు చేకూరిన లబ్ధిని వివరించారు. ప్రజల అంగీకారం మేరకు ఇళ్లకు 'మా నమ్మకం నువ్వే జగన్' స్టిక్కర్లను అతికించారు. సచివాలయ కన్వీనర్ రెడ్డప్ప, గృహసారథులు, వలంటీర్లు పాల్గొన్నారు.

జగనన్నే మా భవిష్యత్తు

బంగారుపాళెం: రాష్ట్రంలో చేపడుతున్న సంక్షేమ పథకాలు ఇతర రాష్ట్రాలకు ఆదర్శంగా నిలుస్తున్నాయని, రాష్ట్రాభివృద్ధి, భవిష్యత్ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డితోనే సాధ్యమని వైఎస్సార్‌సీపీ జిల్లా కార్యదర్శి ప్రకాష్‌రెడ్డి అన్నారు. మండలంలోని తిమ్మోజుపల్లెలో మంగళవారం జగనన్నే మా భవిష్యత్–మా నమ్మకం నువ్వే జగన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. బంగారుపాళెంలో కృష్ణమూర్తి, ఉపసర్పంచ్ కామరాజు ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది. కేఎం కండ్రిగ, సంక్రాంతిపల్లె, ఈచనేరిపల్లె, తగ్గువారిపల్లె, తుంబకుప్పం, చిల్లగుండ్లపల్లె పంచాయతీల్లో వైఎస్సార్‌సీపీ నాయకులు, సచివాలయ కన్వీనర్లు, గృహసారథులు పాల్గొన్నారు.

సమస్యల పరిష్కారమే ధ్యేయం


ఎగువ వెంకటాపురంలో ప్రభుత్వ పథకాలను వివరిస్తున్న ఎమ్మెల్యే ఎంఎస్ బాబు

–పూతలపట్టు ఎమ్మెల్యే ఎంఎస్.బాబు

తవణంపల్లె: సమస్యలు పరిష్కరించడానికి మీ ముంగిటకు వస్తున్నా.. అన్ని వర్గాలకు న్యాయం చేయాలన్నదే సీఎం జగనన్న ఆశయం.. ఆయన్ను మరోసారి సీఎం చేయాలని పూతలపట్టు ఎమ్మెల్యే ఎంఎస్.బాబు కోరారు. గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా మంగళవారం మండలంలోని జొన్నగురకల సచివాలయం పరిధిలోని ఎగువ తడకర పంచాయతీలో పర్యటించారు. ఇంటింటికి వెళ్లి ప్రభుత్వ సంక్షేమ లబ్ధిని వివరించారు. స్థానిక సమస్యలను అడిగి తెలుసుకున్నారు. వైఎస్సార్‌సీపీ అధికారంలోకి వచ్చాక తమ బతుకులు బాగుపడ్డాయని స్థానికులు సంతోషం వ్యక్తం చేశారు. వివిధ సంక్షేమ పథకాలతో ఆర్థికంగా నిలదొక్కుకుంటున్నామని తెలిపారు. జగనన్నకు అండగా ఉంటామని స్పష్టం చేశారు. ఎస్టీల కోసం కేటాయించిన శ్మశాన స్థలంలో ఆక్రమణలు తొలగించాలని స్థానికులు కోరారు. విచారించి తగు చర్యలు తీసుకుంటామని ఎమ్మెల్యే వారికి హామీ ఇచ్చారు. ఆయనతో పాటు ఎంపీడీఓ హరిప్రసాద్‌రెడ్డి, తహసీల్దార్ సుశీలమ్మ, భూసర్వే డీటీ వెంకటరమణ, వైస్ ఎంపీపీ పట్నం ప్రతాప్ రెడ్డి, సచివాలయ మండల కన్వీనర్ హరికృష్ణారెడ్డి, పార్టీ మండల కన్వీనర్ సిద్ధంపల్లె హరిరెడ్డి, నాయకులు గాంధీబాబు, కిషోర్ రెడ్డి, పూర్ణచంద్రారెడ్డి, ఉమామహేశ్వర రెడ్డి, రాజశేఖర్ రెడ్డి, రంజిత్‌రెడ్డి, వినోద్ పాల్గొన్నారు.

నేడు ఎగువ తవణంపల్లెలో..

మండలంలోని ఎగువ తవణంపల్లె పంచాయతీలో బుధవారం ఉదయం 6 గంటల నుంచి మధ్యాహ్నం వరకు గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం జరుగుతుందని ఎంపీడీఓ హరిప్రసాద్ రెడ్డి తెలిపారు. ఎండ తీవ్రత దృష్ట్యా కార్యక్రమాన్ని ఉదయమే ప్రారంభిస్తున్నట్లు చెప్పారు. ఎమ్మెల్యే ఎంఎస్ బాబు ఇంటింటికి తిరిగి ప్రజా సమస్యలను తెలుసుకుని పరిష్కరిస్తారని వివరించారు.

పార్టీలకు అతీతంగా సంక్షేమ పథకాలు


కాశిరాళ్లలో పర్యటిస్తున్న ఎమ్మెల్యే ఎంఎస్ బాబు, నాయకులు


కొటాలలో ఇంటికి స్టికర్ అంటిస్తున్న జెడ్పీ వైస్ చైర్మన్ ధనంజయ రెడ్డి

యాదమరి: వైఎస్సార్‌సీపీ అధికారంలోకి వచ్చాక పార్టీలకు అతీతంగా అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందజేస్తున్నట్లు ఎమ్మెల్యే ఎంఎస్ బాబు, జెడ్పీ వైస్ చైర్మన్ ధనంజయరెడ్డి అన్నారు. మంగళవారం మండలంలోని కొటాల, కాశిరాళ్ల తదితర గ్రామాల్లో పర్యటించారు. సచివాలయ కన్వీనర్లు, గ్రహసారథులతో కలిసి ప్రతి గడపకు వెళ్లి ప్రభుత్వ పనితీరుపై ప్రశ్నలు అడిగి తెలుసుకున్నారు. ముఖ్యమంత్రికి అండగా నిలవాలని కోరారు. అనంతరం యజమాని అనుమతితో ఇళ్లకు స్టిక్కర్లు అంటించారు. కార్యక్రమంలో ఎంపీపీ సురేష్ బాబు, వైస్ ఎంపీపీలు హరనారాయణ రెడ్డి, రవీంద్రబాబు, ఎంపీటీసీ దుర్వాసులు, సర్పంచ్‌లు మనోహర్ రెడ్డి, సురేంద్రరెడ్డి పాల్గొన్నారు.

పక్కాగా పారిశుద్ధ్య కార్యక్రమాలు

చిత్తూరు అర్బన్: ప్రత్యేక రోజుల్లో నగరంలోని ఆయా ప్రాంతాల్లో పారిశుద్ధ్య కార్యక్రమాలను పక్కాగా చేపట్టాలని నగర కమిషనర్ జె.అరుణ ప్రజారోగ్య అధికారులను ఆదేశించారు. మంగళవారం ఉదయం కమిషనర్ పీసీఆర్ కూడలి, గాంధీ విగ్రహం కూడలి ప్రాంతాల్లో జరుగుతున్న పారిశుద్ధ్య పనులను పరిశీలించారు. మహాత్మా జ్యోతిబా పూలే జయంతిని పురస్కరించుకుని ఆయన విగ్రహం వద్ద చేపట్టిన ఏర్పాట్లను పర్యవేక్షించారు. ప్రత్యేక రోజుల్లో నగరంలోని నిర్దేశించిన ప్రాంతాల్లో ప్రత్యేకంగా పారిశుద్ధ్య పనులు చేయించడంతో పాటు నిర్దేశించిన ఏర్పాట్లు పక్కాగా చేపట్టాలన్నారు. పారిశుద్ధ్య పనుల నిర్వహణపై అధికారులు, సిబ్బందికి మార్గనిర్దేశం చేశారు. కార్యక్రమంలో ఎంహెచ్ఓ డా.లోకేష్, శానిటరీ ఇన్‌స్పెక్టర్లు, వార్డు కార్యదర్శులు పాల్గొన్నారు.


పారిశుద్ధ్య కార్మికులతో కమిషనర్ అరుణ

బలహీనవర్గాల ఆశాజ్యోతి పూలే


ఐరాల: నివాళులర్పిస్తున్న బీసీ నాయకులు


యాదమరి: జెడ్పీ వైస్ చైర్మన్ ధనంజయరెడ్డి


పూతలపట్టులో..

ఐరాల: బడుగు బలహీనవర్గాల ఆశాజ్యోతి మహాత్మ జ్యోతిరావు పూలే అని జిల్లా బీసీ సంఘాల ఉపాధ్యక్షుడు సురేంద్రయాదవ్ అన్నారు. మంగళవారం స్థానిక పంచాయతీ కార్యాలయంలో ఆయన చిత్రాపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అంటరానితనం, కులవ్యవస్థ నిర్మూలనతో పాటు మహిళోద్ధరణకు పూలే కృషి చేశారని తెలిపారు. బీసీ నాయకులు మురళి, మునిరాములు, ఢిల్లీప్రతాప్, రమణ, శ్యామల పాల్గొన్నారు.

పూతలపట్టు: మండలంలోని పూతలపట్టు, గొడుగుచింత గ్రామాల్లో పూలే చిత్రపటానికి నివాళులు అర్పించారు. ఆయా కార్యక్రమాల్లో తహసీల్దార్ విజయభాస్కర్, ఎంపీడీఓ గౌరి, ఎస్ఐ హరిప్రసాద్, సర్పంచ్‌లు సుబ్రమణ్యం, మాసిలామణి, జీవరత్నం, ప్రకాష్ పాల్గొన్నారు.

యాదమరి: స్థానిక ఎంపీడీఓ కార్యాలయంలో జెడ్పీ వైస్ చైర్మన్ ధనంజయ రెడ్డి, అధికారులు పూలే చిత్రపటానికి నివాళులర్పించారు. ఆయన సేవలను కొనియాడారు. ఎంపీపీ సురేష్, ఎంపీడీఓ శివరాజ్, నాయకులు మనోహర్ రెడ్డి, బాలాజీ పాల్గొన్నారు.

తవణంపల్లె: మండల కేంద్రంలో జరిగిన పూలే జయంతి వేడుకల్లో టీడీపీ నాయకులు దిలీప్‌నాయుడు, మధుకుమార్, సప్తగిరి ప్రసాద్ పాల్గొన్నారు.

ఫ్యామిలీ డాక్టర్‌తో ఇంటి ముంగిటకే వైద్యం

ఐరాల: ఫ్యామిలీ డాక్టర్ కార్యక్రమంతో ఇంటి ముంగిటకే వైద్య సేవలు అందిస్తున్నట్లు స్థానిక పీహెచ్‌సీ వైద్యాధికారి పూర్ణలత అన్నారు. మంగళవారం పొలకల–2లో 104 వైద్య శిబిరం నిర్వహించారు. 70 మంది రోగులకు వైద్య పరీక్షలు చేసి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. అలాగే దీర్ఘకాలిక, ఆరోగ్యశ్రీ పథకం ద్వారా శస్త్ర చికిత్సలు చేసుకున్న రోగుల ఇళ్ల వద్దకే వెళ్లి ఆరోగ్య పరిస్థితులు తెలుసుకుని సూచనలు, సలహాలు ఇచ్చారు. వడదెబ్బ తగలకుండా ముందు జాగ్రత్త చర్యలు పాటించాలని గ్రామస్తులకు సూచించారు.

పానాటూరులో ఫ్యామిలీ డాక్టర్ సేవలు

గుడిపాల: మండలంలోని పానాటూరు గ్రామంలో మంగళవారం ఫ్యామిలీ డాక్టర్ కార్యక్రమంలో భాగంగా వైద్యాధికారి డాక్టర్ రష్మిత 70 మంది రోగులకు వైద్య పరీక్షలు నిర్వహించారు. అనంతరం ఉచితంగా మందులను పంపిణీ చేశారు. గర్భిణులు, బీపీ, మధుమేహ వ్యాధిగ్రస్తులకు పరీక్షలు నిర్వహించి తగు సూచనలు ఇచ్చారు. అంటువ్యాధులు ప్రబలకుండా జాగ్రత్తలు పాటించాలన్నారు. గర్భిణులు క్రమం తప్పకుండా పరీక్షలు చేయించుకోవాలన్నారు. కార్యక్రమంలో సిబ్బంది శ్రీలక్ష్మి, ప్రియాంక, శివగామి, మార్కొండయ్య, ప్రవీణ్, ఆశావర్కర్లు కోకిల, సుజాత, మణిమేఘలలు పాల్గొన్నారు.


గుడిపాల: వైద్య పరీక్షలు నిర్వహిస్తున్న డాక్టర్ రష్మిత